అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

బీజేపీ చేసిందేమి లేదు

- రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖాళీ
- కాంగ్రెస్ మేనిఫెస్టో తెలుగు ప్రతుల విడుదల
- తెలంగాణకు 23 ప్రత్యేక హామీలు
- జనసంద్రంగా తుక్కుగూడ

అక్షర దర్బార్, హైదరాబాద్ః కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో నిర్వహించిన 'జన జాతర' బహిరంగ సభ విజయవంతమైంది. సభ పూర్తి స్థాయిలో విజయం కావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. సభ ప్రాంగణానికి రాహుల్ గాంధీగా నామకరణం చేశారు. అన్ని జిల్లాల నుంచి కార్యకర్తలు పెద సంఖ్యలో హాజర య్యారు. దాదాపు 10లక్షల మంది సభకు తరలివె ళ్లారు. దాదాపు వంద మంది కళాకారులు కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను ఆట పాటలతో వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ సభలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో తెలుగు ప్రతులను పార్టీ అగ్రనేతలు రాహుల్ గంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఇతర ప్రముఖులు విడుదల చేశారు. ఇక్కడి నుంచి ప్రచార శంఖారావాన్ని పూరించారు. న్యాయ పత్ర పేరుతో మేనిఫెస్టోను ప్రవేశపెట్టారు. జాతీయ స్థాయిలో ఇచ్చే హామీలే కాకుండా తెలంగాణకు 23 ప్రత్యేక హామీలు ఇచ్చారు. హైదరాబాద్ లో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటుకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. మంత్రి కొండా బీఆర్ఎస్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కేసీఆర్ బాష మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సభతో బీఆర్ఎస్ ఖాళీ అవుతుందన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మోడీ ఏం అభివృద్ధి చేసాడని ప్రశ్నించారు. త్యాగశీలి రాహుల్ గాంధీకి ప్రధానిగా ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.

ఏసీబీకి పట్టుబడిన ఎస్సై, కానిస్టేబుల్

అక్షర దర్బార్, మాదాపూర్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మాదాపూర్ స్టేషన్ లో ఎస్సైగా పనిచేస్తున్న ఎం.రంజిత్ కుమార్, కానిస్టేబుల్ విక్రంను ఏసీబీకి పట్టు బడ్డారు. వీరు మాదాపూర్ ప్రాంతానికి చెందిన ముదావత్ లక్ష్మణ్ ను రూ. 50వేలు డిమాండ్ చేయగా రూ.30 వేలకు ఒప్పందం కుదిరింది. ఆ డబ్బును శనివారం విక్రం తీసుకుని డ్రాలో వేసుకున్నాడు. అంతలోనే ఏసీబీ అధికారులు ఆ డబ్బును స్వాధీనం చేసుకొని ఎస్సై, కానిస్టేబుల్ పై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తెరలించారు. ఓ కేసు విషయంలో లక్ష్మణ్ ను అరెస్టు చేయకుండా, లోక్ అదాలత్ లో సమస్య పరిష్కారం కోసం పోలీసులు డబ్బులు డిమాండ్ చేయడంతో ఆయన ఏసీబీ అధికారులను ఆశ్రయించగా వారు వలపన్ని పట్టుకున్నారు.

బెల్ట్ షాపులపై దాడి

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః వరంగల్ లోని బెల్ట్ షాపులపై పోలీసులు దాడులు నిర్వహించారు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని తెలుసుకున్న పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. 25వేల రూపాయల విలువ చేసే మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు దాడులు నిర్వ హించినట్లు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ తెలిపారు. అక్రమంగా లైసెన్స్ లేకుండా మద్యం అమ్మకాలు జరుపుతున్న పలువురుపై మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేశారు.

కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గణేష్

అక్షర దర్బార్, హైదరాబాద్ః సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థిగా నారాయణ శ్రీ గణేష్ ను ఆ పార్టీ నాయకత్వం ప్రకటిం చింది. ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో ఈ ఉప ఎన్నిక జరగుతున్నది. ఈ స్థానం నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత అద్దంకి దయాకర్ టికెట్ ఆశించారు. ఆయనను కాదని గణేష్ కు కేటాయించడం చర్చనీయాంశమైంది.

సరిహద్దులో ఎన్‌కౌంటర్

ముగ్గురు మావోయిస్టుల మృతి

అక్షర దర్బార్, ములుగు, వెంకటాపురంః తెలంగాణ- ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల సరిహద్దులో శనివారం భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ సంఘటనలో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. ఈ కాల్పులతో అటవీ ప్రాంతం మారు మ్రోగింది. స్థానిక ప్రజలను భయాందోళనకు గురిచేసింది. తెలంగాణ గ్రే హౌండ్స్ బలగాలు, ఛత్తీస్ గఢ్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ పూర్తి చేశారు. ములుగు జిల్లా వెంకటాపురం పరిధిలోని కర్రిగుట్టలు, ఛత్తీస్ గఢ్ రాష్ట్రం పూజారి కాంకేర మధ్య ఈ కాల్పులు జరిగాయి. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను, సంఘటన స్థలంలో లభించిన ఏకే 47, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.